తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
శుక్రవారం
17 జనవరి 2025
పేజీలు : 08
Follow :

## నేటి నుండి పోలీస్ క్రీడలు ప్రారంభం



- వరంగల్ సిపి అంబర్ కిషోర్‌ఝా వెల్లడి

**వరంగల్ ఈస్ట్, జనవరి 16 (జనం సాక్షి) :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ మూడవ వార్షిక గేమ్స్, స్పోర్ట్స్ మీట్ నేటి ఉదయం పది గంటలకు హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ప్రారంభమవుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఓ ప్రకటన తెలియజేసారు. మూడు రోజులపాటు జరిగే ఈ పోలీస్ క్రీడల్లో సెంట్రల్ జోన్, వెస్ట్ జోన్, ఈస్ట్ జోన్‌తోపాటు, పోలీస్ అనుబంధ విభాగాలు, ఆర్మడ్ రిజర్వ్ విభాగాలకు పోలీస్ క్రీడాకారులు 12 క్రీడాంశాల్లో పోటీ పడుతారని. ఈ పోటీల్లో విజేతలు నిలిచిన పోలీస్ క్రీడాకారులకు క్రీడల ముగింపు రోజున బహుమతి ప్రధానం చేయడంతో పాటు వచ్చే నెలలో కరీంనగర్ లో నిర్వహించబడే రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడా పోటీల్లో పాల్గొంటారు. ఈ క్రీడా పోటీలను అత్యధిక సంఖ్యలో ప్రజలు తిలకించి పోలీస్ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ ఈ క్రీడలను విజయవంతం చేయాల్సిందిగా పోలీస్ కమిషనర్ తెలిపారు.

## పథకాల అమలు సర్వే పరిశీలన



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ప్రభుత్వ పథకాల అమలుపై నిర్వహిస్తున్న సర్వేను గురువారం అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ పరిశీలించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని బోర్లగూడెం, ముత్తారం గ్రామ పంచాయతీలలో రైతు భరోసా, రేషన్ కార్డుల విచారణపై గురువారం అదనపు కలెక్టర్ క్షేత్ర స్థాయి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా రేషన్ కార్డుల పరిశీలన, రైతు భరోసా పథకం అమలు, మహాముత్తారం మండల తహసీల్దార్ కార్యాలయంలో పలు కార్యాచరణల అమలుపై సమీక్ష నిర్వహించారు. అనంతరం మహదేవపూర్ మండలంలోని అన్నారం గ్రామ పంచాయతీలో మిగతా 2లో..

## క్షేత్ర స్థాయి సర్వే ప్రక్రియ పారదర్శకంగా పూర్తి చేయాలి

- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్



**ములుగు ప్రతినిధి, జనవరి 16(జనంసాక్షి) :** గోవిందరావు పేట మండలం పస్రా గ్రామ పంచాయితీ పరిధిలోని నేతాజీ గూడెంలో జరుగుతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, క్రొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల విచారణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నాలుగు పథకాల అమలుకు జిల్లాలో సర్వే ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. ఈ సర్వేలో భాగంగా పర్యవేక్షణకు అన్ని మండలాలకు ప్రత్యేక అధికారులను నియమించగా, విచారణ బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వివరాలను సేకరిస్తున్నాయని ఆయన వివరించారు. సర్వే నిర్వహణ ద్వారా పథకాల అమలుకు లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. సర్వే నిర్వహణకు ప్రజల సహకారం అందించాలని ఆయన సూచించారు. ప్రభుత్వం ప్రకటించిన నాలుగు పథకాల లబ్ధి ప్రతి కుటుంబానికి అందేలా చర్యలు తీసుకోవడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన స్పష్టం చేశారు. రైతు భరోసా సర్వే తీరును పరిశీలించిన కలెక్టర్ అభినందించారు. రైతు భరోసాకు సాగులో ఉన్న భూముల వివరాలు నమోదుకు వ్యవసాయ, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా సర్వేలో పాల్గొంటున్నారని తెలిపారు. వ్యవసాయానికి అనువుగా లేని భూములు అనగా నాలాలు, కన్వర్షన్ అయిన భూములు, రియల్ ఎస్టేట్ భూములు, మైనింగ్ చేస్తున్న భూములు, ప్రభుత్వం ప్రాజెక్టులు కొరకు తీసుకున్న భూములు తదితర వివరాలను ఎలాంటి పొరపాటుకు తావులేకుండా పకడ్బందీగా నమోదులు చేస్తున్నట్లు తెలిపారు. సర్వేలో ఏమైనా సమస్య వస్తుందా వస్తే కారణాలను వ్రాయాలని సూచించారు. 16 నుండి 20వ తేది వరకు సర్వే జరుగుతుందని, 21 నుండి 24వ తేది వరకు గ్రామసభలు నిర్వహించి అర్హుల జాబితాను సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. మిగతా 2లో..

## దమ్మున్న వార్తలు ప్రచురించడంలో జనంసాక్షి ముందంజ

- శ్రీరాంపూర్ ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ జక్కారెడ్డి

**నస్పూర్ జనవరి 16 (జనంసాక్షి):** ప్రజా సమస్యల పరిష్కారం కొరకు దమ్మున్న వార్తలను ప్రచురిస్తూ ప్రజల మనసును చూరగొంటూ జనంసాక్షి పత్రిక ముందంజలో ఉందని శ్రీరాంపూర్ ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ జక్కారెడ్డి పేర్కొన్నారు. మిగతా 2లో..





## ఎంపీఎల్ విజేత గుడిపేట్ టైటాన్స్





- ట్రోఫీలు అందజేసిన అంజనీపుత్ర యాజమాన్యం

**మంచిర్యాల ప్రతినిధి, జనవరి 16 (జనంసాక్షి) :** మంచిర్యాల పట్టణంలోని శివాజీ గ్రౌండ్‌లో 10 రోజుల నుండి జరుగుతున్న మంచిర్యాల ప్రీమియర్ లీగ్ (ఎంపీఎల్) సీజన్–2 క్రికెట్ పోటీల్లో భాగంగా గురువారం ఎస్ఆర్‌హెచ్ (ఎన్‌టీఆర్) నగర్, గుడిపేట్ టైటాన్స్ టీమ్‌ల మధ్య ఫైనల్ మ్యాచ్ జరిగింది. ఈ పోటీలో విజేతగా గుడిపేట టైటాన్స్ నిలిచారు. ఈ టీంకు లక్ష రూపాయల ప్రైజ్ మనీ ను ట్రోఫీ ని అంజనీపుత్ర అధినేత గుర్రాల శ్రీధర్, ఎండీ పిల్లి రవి అందజేశారు. రన్నర్స్ గా గెలిచిన వారికి వసుధ హాస్పిటల్ సన్నీ పటేల్ కెల్విన్ హాస్పిటల్ కొమ్ము శ్రీనివాస్, ఉదారి చంద్రమోహన్ గౌడ్ చేతుల మీదుగా 50 వేల రూపాయల నగదు బహుమతి అందించారు. ఈ సందర్భంగా గుర్రాల శ్రీధర్ మాట్లాడుతూ.... ఐపీల్ తరహాలో ఇంత మంచి టోర్నమెంట్ నిర్వహించిన గురూస్ క్రికెట్ అకాడమీ నిర్వాహకులు దుర్గా ప్రసాద్, బింగి శివకిరణ్, వైద్య ప్రశాంత్, శ్రీనివాస్, బొంతల శివ, కోకాకోలా లక్ష్మణ్, సంతోశ్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో అంజనీపుత్ర ఎక్సిక్యూటివ్ డైరెక్టర్ లు సూరినేని కిషన్ , కాసర్ల సదానందం మరియు డైరెక్టర్లు పాల్గొన్నారు.

## అర్హులకే లబ్ధి చేకూరాలి

- జాబితా కూర్పునకు క్షేత్రస్థాయి పరిశీలన జరగాలి
- ఆదిలాబాద్ జిల్లా పాలనాధికారి రాజర్షి షా



**ఆదిలాబాద్ ప్రతినిధి, జనవరి 16 (జనంసాక్షి) :** ప్రభుత్వ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. గురువారం ఆయన జిల్లాలోని కొండాపూర్ పొన్న గ్రామాలలో పర్యటించారు. సంబంధిత అధికారులు చేస్తున్న రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ల సర్వే సూపర్ చెక్ ల ఫీల్డ్ వెరిఫికేషన్ ను దగ్గరుండి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా, లబ్ధిదారుల జాబితాను రూపొందించడంలో అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ నెల 16 నుండి 20వ తేదీ వరకు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి జాబితాను రూపొందించాలని ఆదేశించారు. ఈ నెల 21 నుండి చేపట్టనున్న గ్రామ సభలలో ఆ జాబితాను ప్రవేశపెట్టి, ఆమోదం పొందిన మీదట అర్హుల జాబితాను కలెక్టర్ కార్యాలయంలో అందించాలని , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద అర్హులైన కుటుంబానికి సంవత్సరానికి 12 వేల రూపాయలు, మొదటి విడతగా 6 వేల రూపాయలు అందించడం జరుగుతుందని, భూమిలేని నిరుపేదలు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కనీసం 20 రోజులపాటు పని దినాలు ఉన్న వారి వివరాలతో అర్హుల జాబితా రూపొందించాలని, ఉపాధి హామీ కూలీల ఆధార్ కార్డును అనుసంధానం మిగతా 2లో..

# ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన

**వరంగల్ ఈస్ట్, జనవరి 16 (జనం సాక్షి)** : రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా గురువారం నర్సంపేటలో ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ అతివేగం ఓవర్ లోడ్ మొబైల్ మాట్లాడుతూ వాహనాల నడపడం చేయకూడదని చెప్పారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శోభన్ బాబు, ఏ ఎం వి ఐ ఉదయ్ కుమార్ ఆటో, క్యాబ్ డ్రైవర్లు పాల్గొన్నారు.



## క్షేత్ర స్థాయి సర్వే ప్రక్రియ పారదర్శకంగా పూర్తి చేయాలి

నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం సర్వే, గ్రామసభలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జవహర్ రెడ్డి, పంచాయితీ కార్యదర్శి శ్వేత, జెఏబిసి అంజుమ్, గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పథకాల అమలు సర్వే పరిశీలన

పథకాల అమలు పరిస్థితులపై అవగాహన కల్పించారు. ఈ పరిశీలనలో పథకాల అమలు విధానం, లబ్ధిదారుల సమస్యలు, అధికారుల నుంచి వచ్చిన నివేదికలను పరిశీలించి, ఆయన తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్ పాల్గొన్నారు.

## దమ్మున్న వార్తలు ప్రచురించడంలో జనంసాక్షి ముందంజ

గురువారం శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ అండ్ పిసి సెక్యూరిటీ కార్యాలయంలో జనంసాక్షి (2025) నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. పత్రికలు సమాజంలో నిష్పక్షపాతంగా ఉండాలన్నారు. ప్రజా సమస్యలను వెలికి తీసినప్పుడే పత్రికలకు సరైన గుర్తింపు లభిస్తుందని అన్నారు. ప్రజల శ్రేయస్సు కోసం పాటుపడు తున్న జనంసాక్షి దినపత్రిక రానున్న రోజుల్లో మంచి గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యాక్టింగ్ జమ్మేదార్ సత్యనారాయణ,ఐడి పార్టీ సిబ్బంది రమేష్,సతీష్,అడ్వర్టైజ్మెంట్ ఇంచార్జ్ మద్దె రాజ్ కుమార్,నస్పూర్ రిపోర్టర్ గురునాథం నరేందర్ గౌడ్,పాయిరాల సతీష్ పాల్గొన్నారు.

## ఘనంగా జైపాల్ రెడ్డి జయంతి వేడుకలు

పాలకుర్తి, జనవరి 16 (జనంసాక్షి) మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ జైపాల్ రెడ్డి 80వ జయంతి వేడుకల సందర్భంగా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ అనుమాండ్ల ఝాన్సీరెడ్డి మాట్లాడారు.

## రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా వాహన చోద కులకు అవగాహన

**అదిలాబాద్ ప్రతినిధి ( జనసాక్షి)** : రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా గురువారం జైనథ్ మండలం లోని బొరజ్ అంతరాష్ట్ర రోడ్డు రవాణా చెక్ పోస్ట్ వద్ద రోడ్డు రవాణా శాఖ ఆధ్వర్యంలో అధికారులు వాహన చోదకులకు వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవాలని పాటించాల్సిన పద్ధతులపై అవగాహనను కల్పించారు. ఈ సందర్భంగా ఎం వి ఐ లు అల్లే శ్రీనివాస్, విద్యాధర్ రెడ్డిలు ద్విచక్ర మరియు లారీలు నడిపే డ్రైవర్లకు వాహనాలు నడిపే సమయంలో ఇలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశాలపై ఫ్లెక్సీ పై చిత్రించబడిన రోడ్డు భద్రత గురించి సవివరంగా వివరించారు. భారీ వాహనాలు నడిపే డ్రైవర్లకు కొంత భాగంలో పక్కనుండి వచ్చే వాహనాలు కనిపించవని దానిని బ్లైండ్ స్పాట్ గా గుర్తిస్తారని కావున వాహనాలు నడిపే డ్రైవర్లతో పాటు భారీ వాహనాల పక్కనుండి వెళ్లే ద్విచక్ర వాహనాలు ఇతర వాహనాల చోధకులు బ్లైండ్ స్పాట్ పార్టీలో ప్రయాణం చేస్తున్నప్పుడు అత్యంత చాకచక్యంగా ఉండాలని అప్పుడే ప్రమాదాలను నివారించవచ్చని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ విద్యాధర్ రెడ్డిలు వివరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని మనదేశంలో హెల్మెట్ ధరించకపోవడం వలన శాతం మంది ప్రమాదాలలో మృతి చెందుతున్నారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. హెల్మెట్ వలన ఒక ప్రాణాన్ని నిలుపుకోవడమే కాకుండా ఒక కుటుంబాన్ని వీధిన పడకుండా కూడా చేస్తుందని ప్రతి ఒక్కరూ వాహనం నడిపేవారు హెల్మెట్ యొక్క అత్యవసరంగా గుర్తించి ధరించాలని పేర్కొన్నారు. ఈ అవగాహన సందర్భంగా పలువురు వాహన డ్రైవర్లు కూడా వారి యొక్క అనుమానాలను నివృత్తి చేసుకున్నారు . ఈ అవగాహన కార్యక్రమంలో పలువురు రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ అధికారులు కూడా పాల్గొన్నారు.

# రైతు సంక్షేమం కోసం రైతు భరోసా అమలు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**లక్షెట్టిపేట జనవరి 16 (జనం సాక్షి)** : జిల్లాలోని రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం రైతు భరోసా అమలు చేసేందుకు చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని లక్షెట్టిపేట మండలం ఎల్లారం, గుల్లకోట గ్రామపంచాయతీలు, లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని 5వ వార్డులో కొనసాగుతున్న రేషన్కార్డు, రైతుభరోసా సర్వే ప్రక్రియను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హత గల ప్రతి లబ్దిదారుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించేందుకు అధికార యంత్రాంగం సమన్వయంతో పని చేస్తుందని తెలిపారు. రైతు భరోసా, రేషన్ కార్డులు ఇతర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై సమగ్ర విచారణ జరిపి ఎలాంటి పొరపాట్లు, అవకతవకలు లేకుండా జాబితా రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సంక్షేమ



పథకాల అమలు ద్వారా జిల్లాలోని అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి పథకాల ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలని, దరఖాస్తుదారులలో అర్హులైన వారిని ఎంపిక చేసేందుకు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి జాబితాను రూపొందించాలని తెలిపారు. రైతు భరోసా పథకానికి అర్హులైన వారి జాబితా తయారు చేయాలని, వ్యవసాయ అధికారులు రూపొందించిన జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలని, రేషన్ కార్డుల కొరకు వచ్చిన దరఖాస్తుదారుల పూర్తి వివరాలను నమోదు చేయాలని, నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. రేషన్ కార్డులలో పేర్ల తొలగింపులు, చేర్పులు, నూతన కార్డుల కొరకు అర్హత గల వారి జాబితాను రూపొందించాలని, వారి ఆదాయ వివరాలు నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్షెట్టిపేట మండల తహశీల్దార్ దిలీప్ కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరోజ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సమేతంగా వీరభద్రుని దర్శించుకున్న ఎల్కతుర్తి సీఐ

**భీమదేవరపల్లి, జనవరి 16(జనం సాక్షి)** : మకర సంక్రాంతి పర్వదినమును పురస్కరించుకుని,భీమదేవరపల్లి మండలం కొత్తకొండ వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాల భాగంగా గురువారం ఎల్కతుర్తి సీఐ పులి రమేష్ కుటుంబ సమేతంగా వచ్చి గుమ్మడికాయ నెత్తిన పెట్టుకొని,అలయ ప్రదక్షిణలు చేసి,కుటుంబ సమేతంగా వీరభద్రుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలయ అర్చకులు పూర్వ కుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఈవో పి.కిషన్ రావు అర్చకులు సీఐ పులి రమేష్,కు దేవస్థానం తరఫున శేష వస్త్రము స్వామివారి చిత్రపటం తో ఘనంగా శాలువాతో సత్కరించారు. దేవస్థానం





చైర్మన్ కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా,ఆలయ ఈవో పి.కిషన్ రావు, మ్యెగిలిపాలెం రాంబాబు,ముఖ్య అర్చకులు కానిస్టేబులు తిరుపతి,నాగరాజు, ఉన్నారు.

### వీరభద్రుడిని దర్శించుకున్న స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు వలస సుభాష్ చంద్రబోస్

భీమదేవరపల్లి మండలం కొత్తకొండ గ్రామంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ వీరభద్ర స్వామిని అలయంలో గురువారం వీరభద్రుడిని దర్శించుకున్న ప్రముఖ సంఘ సేవకులు సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రాష్ట్ర గవర్నర్ అవార్డు గ్రహీత బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వలస సుభాష్ చంద్రబోస్ స్వామివారికి ప్రత్యేక పూజ చేశారు. వారి వెంట జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గొర్ల ఐలేష్ యాదవ్,సంకల్ప సంస్థ కోఆర్డినేటర్ కంకటి వెంకటేష్ గౌడ్ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకే లబ్ది చేకూరాలి

చేయడం జరిగిందని తెలిపారు. రైతు భరోసా పథకానికి అర్హులైన వారి జాబితా తయారు చేయాలని, ఎట్టి పరిస్థితులలో సాగుకు యోగ్యం కానీ భూములు, గుట్టలు, నివాసాలు కలిగిన ఇతర భూములు, వెంచర్లు, భూ సేకరణ కింద తీసుకున్న సాగునీటి ప్రాజెక్టులు, చెరువులు, కాలువలు, రైల్వే లైన్, రహదారుల కోసం తీసుకున్న భూముల వివరాలు జాబితాలో ఉండకూడదని తెలిపారు. సాగుకు యోగ్యంగా ఉండే భూముల వివరాలతో జాబితా తయారు చేయాలని, వ్యవసాయ అధికారులు రూపొందించిన జాబితాను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని తెలిపారు. రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తుదారుల పూర్తి వివరాలను నమోదు చేయాలని, గ్రామీణ ప్రాంతాలలో నివసించే వారి వార్షిక ఆదాయం లక్షా 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాలలో నివసించే వారికి 2 లక్షల రూపాయలకు మించి ఉండకూడదని తెలిపారు. రేషన్ కార్డులలో పేర్ల తొలగింపులు, కొత్త పేర్లను చేర్చడం వంటివి కూడా చేయాల్సి ఉంటుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియ జిల్లాలో దాదాపుగా పూర్తయ్యిందని, అర్హులైన వారి జాబితా క్షేత్రస్థాయిలో మరోమారు సమగ్ర పరిశీలన జరపాలని, వార్డు సభలు, గ్రామ సభల ద్వారా అర్హులైన వారి జాబితా రూపొందించి మండల పరిషత్ అభివృద్ధి అధికారుల లాగిన్ ద్వారా కలెక్టర్ లాగిన్ కు పంపించాలని సూచించారు. క్షేత్రస్థాయి పరిశీలనకు పంచాయతీ కార్యదర్శులు, మండల వ్యవసాయ విస్తరణాధికారులు, ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులు, రెవెన్యూ సిబ్బందితో కూడిన బృందాలు పరిశీలన ప్రక్రియ నిర్వహిస్తారని తెలిపారు. ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా, ప్రభుత్వ మార్గదర్శకాలకనుగుణంగా, ఆయా సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూరేలా పూర్తి పారదృకత, నిబద్ధతతో క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియను నిర్వహించాలని తెలిపారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ తుకారాం, డీఎల్పీవో ఫణీంద్ర, ఎంపిడిఓ, ఏఈవో, ఏవో ఉన్నారు.

## ఎమ్మెల్యే దొంతిని కలిసిన రూపిక శ్రవణ్ కుమార్



**చెన్నారావుపేట, జన వరి 16 (జనం సాక్షి):** నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ రూపిక శ్రావణ్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు. 41 రోజుల పాటు అయ్యప్ప దీక్షను పూర్తిచేసుకుని శబరిమలను దర్శించుకుని అయ్యప్ప ప్రసాదాన్ని గురువారం నర్సంపేట ఎమ్మెల్యే మాధవరెడ్డికి అందించినట్టు తెలిపారు.

## మనస్థాపంతో వ్యక్తి మృతి

**చిట్యాల జనవరి 16( జనంసాక్షి):** మనస్థాపంతో పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మండలంలోని కైలాపూర్ శివారు శాంతినగర్ గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు ,కుటుంబ సభ్యుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన ఓర్సు రాజమల్లు తన ఇంటి స్థలాన్ని తుమ్మల శ్రీను, సంపంగి కొమురయ్య అను అతడికి అమ్మగా అది తను శుద్ధి చేసుకున్న భూమి అని తెలిపారు. కాగా భూమి విషయంలో తుమ్మల శ్రీను, సంపంగి కొమురయ్యలు భూమి ఎక్కడిది రా అని దుర్బుష లాడడంతో మనస్తాపం చెంది గుర్తు తెలియని పురుగుల మందు తాగాడు. వెంటనే కుటుంబ సభ్యులు చిట్యాల లోని సామాజిక హాస్పిటల్ కు తరలించి ,మెరుగైన వైద్యం కోసం ఎంజీఎం కు తరలించి చికిత్స అందిస్తుండగా ,పరిస్థితి విషమించి గురువారం మృతి చెందాడని కొడుకు ఓర్సు బిక్షపతి దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జి శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లు, కొత్త పింఛన్లు వికలాంగులకు మంజూరు చేయాలి

**చిట్యాల జనవరి 16 (జనంసాక్షి)** : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ నెల 26 నుంచి చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో వికలాంగులందరికి అవకాశం కల్పించి ఇళ్లు మంజూరు చేయాలని వికలాంగుల సంఘం నాయకుడు పుల్ల మల్లయ్య ప్రభుత్వాన్ని కోరారు. గురువారం మండల కేంద్రంలో ఆయన ఈసందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ పథకాలలో వికలాంగులకు తీవ్రంగా అన్యాయం జరిగిందని అన్నారు. వికలాంగులకు ఇందిరమ్మ ఇళ్లతో పాటు సంక్షేమ పథకాలు మంజూరు చేయాలన్నారు.

# కామ్రేడ్ లెనిన్ శత వర్ధంతి సభను జయప్రదం చేయండి

◆ **నంది రామయ్య సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి**



**ఖానాపూర్ రూరల్,16 జనవరి (జనంసాక్షి):** జనవరి 21న హైద్రాబాద్‌లో జరిగే, కామ్రేడ్ లెనిన్ శత వర్ధంతి సభను జయప్రదం చేయాలని పిలుపునిస్తూ, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో ఖానాపూర్ మండల కేంద్రంలోనీ గురువారం విశ్రాంతి గెస్ట్ హౌస్‌లో కామ్రేడ్ లెనిన్ శత వర్ధంతి సభల గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్)మాస్ లైన్ పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శి నంది రామయ్య మాట్లాడుతూ మహోపాధ్యాయుడు కామ్రేడ్ లెనిన్ శత వర్ధంతి ముగింపు సభ లెనిన్ కృషిని రచనలను మననం చేసుకోవాలని 21 జనవరి 2025న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే వంద సంవత్సరాల ముగింపు సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు కామ్రేడ్ లెనిన్ నిర్దిష్ట పరిస్థితులు నిర్దిష్ట పరిశీలననే మార్క్సిజానికి గుండెకాయ అని చెప్పి ఈ అవగాహన ప్రకారమే రష్యా నిర్దిష్ట పరిస్థితులను నిర్దిష్టంగా పరిశీలించి అనేక గ్రంథాలను లెనిన్ రచించాడని వీటినే మనం లేనినిజం అంటామని తెలిపారు. కావున ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు రామ లక్ష్మణ్ ,బక్కన్న ,అంకుశ్ రావ్, నాయకులు జక్కుల రాజన్న, కుర్మ రాజన్న, గోనే నారాయణ, గోరేమియా, గొనే లచ్చన్న, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు శరీర దారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

◆ **జైపూర్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు దూస్స భూమన్న**



**మంచిర్యాల, ప్రతినిధి జనవరి 16 (జనంసాక్షి) :** క్రీడల వల్ల శారీర దారుఢ్యంతోపాటు పాటు ప్రతిభ నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయని, క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని జైపూర్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు దూస్స భూమన్న పేర్కొన్నారు.మంచిర్యాల జిల్లా జైపూర్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న మండల స్థాయి వివి క్రికెట్ పోటీల్లో భాగంగా గురువారం రోజున మిట్టపల్లి వెంకటరావుపల్లి టీముల మధ్య జరిగే మ్యాచ్‌లో వెంకట్రావుపల్లి క్రికెట్ టీం సభ్యులకు మద్దతు తెలిపారు. వెంకట్రావుపల్లి క్రికెట్ టీం సభ్యులు కొట్టిన ప్రతి ఫోర్ కి ప్రతి సిక్స్ కి ప్రతి వికెట్ తీసిన క్రీడాకారులకు ఒక్కొక్క దానికి 100 రూపాయల చొప్పున క్రీడాకారులకు నగదు రూపంలో ప్రైజ్ మనీని అందజేశారు.ఈ సందర్భంగా భూమన్న మాట్లాడుతూ. చెన్నూరు శాసనసభ్యులు డాక్టర్ వివేక్ వెంకటస్వామి పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు వంశీకృష్ణ ఏడాది పాలన విజయవంతమైన సందర్భాన్ని పురస్కరించుకొని ఈ క్రికెట్ పోటీలు నిర్వహించడం హర్షించ విషయమని అన్నారు. యువత చెడు మార్గం వైపు వెళ్లకుండా శరీర దృఢత్వానికి మానసిక ఉల్లాసానికి క్రీడలు బాగా ఉపయోగపడతాయని అన్నారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో క్రీడలు ఆడాలని గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలని క్రీడాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రిపోర్టులు దుర్గా ప్రసాద్ బాలరాజు గౌడ్ క్రికెట్ టీం కెప్టెన్ భీమిని సంజీవ్ క్రీడాకారులు భీమేష్ అరుణ్ అక్షయ్ తేజు కామెర మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

# నిబంధనలు పాటించని ప్రైవేట్ నర్సింగ్ హొమ్‌లకు షోకాస్ నోటీసులు

◆ **జిల్లా వైద్యాధికారి డాక్టర్ గోపాలరావు**






**ములుగు ప్రతినిధి,జనవరి 16(జనంసాక్షి):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు, ఐటీడీఏ డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ క్రాంతి కుమార్, జిల్లా కీటకజనిత మరియు టీబి నియంత్రణ అధికారి డాక్టర్ చంద్రకాంత్, ఇంఛార్జి డెమో సంపత్ మరియు డిఈఓ కిరణ్‌లు పస్రాలోని జయ నర్సింగ్ హెూమ్, శ్రీ చక్ర నర్సింగ్ హెూమ్ లోని లాబ్స్, ఆపరేషన్ థియేటర్స్, వార్డ్స్, స్కానింగ్ మిషన్స్ మరియు రికార్డ్స్ పరిశీలించారు. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ లోని నిబంధనల ప్రకారము డాక్టర్ల వివరాలను ధరల పట్టికను డిస్ప్లే చేయాలని, బయోలాజికల్ వేస్ట్ మేనేజ్మెంట్, పొల్యూషన్ సర్టిఫికెట్లను కలిగి ఉండాలని సిబ్బందికి వివరించారు. లింగ నిర్ధారణ పరీక్షలను చేయకూడదని లేని యెడల లింగ నిర్ధారణ ఆక్ట్ ప్రకారం నర్సింగ్ హెూమ్ లపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని నర్సింగ్ హెూమ్ నిర్వాహకులకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గోపాలరావు తెలిపారు. నర్సింగ్ హెూమ్ లలో పనిచేసే డాక్టర్ల వివరాలు మరియు పార మెడికల్ సిబ్బంది వివరాల సర్టిఫికెట్లను లేని నర్సింగ్ హెూమ్లకు, బయో వేస్ట్ మేనేజ్మెంట్ సర్టిఫికెట్, పొల్యూషన్ సర్టిఫికెట్ ఫైర్ సేఫ్టీ సర్టిఫికెట్లు లేనందున జ యా నర్సింగ్ మరియు శ్రీ చక్ర నర్సింగ్ హెూమ్ లకు షోకాజ్ నోటీస్లు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు నర్సింగ్ హెూమ్ గృహకులకు అందజేశారు. లింగనిర్ధరణ పరీక్షలు చేయకూడదని, గర్భిణీ స్త్రీలకు లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే పిసి -పిఎన్డిటి యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోబడతాయని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు తెలిపారు. డెలివరీలను హెచ్ఎంఐఎస్ పోర్టల్‌లో నమోదు చేయాలని తెలిపారు. మలేరియా, చికెన్ గున్యా లాంటి కేసులు నిర్ధారణ అయితే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయానికి సమాచారాన్ని తెలియజేయాలని చెప్పారు.

# 19న ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనంలి



**పర్వతగిరి, జనవరి 16: (జనంసాక్షి) :**తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలని ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి జిల్లా వరంగల్ అధికార ప్రతినిధి, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు చల్ల వెంకన్న అన్నారు పర్వతగిరి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో చల్ల వెంకన్న మాట్లాడుతూ ఈనెల 19న డాక్టర్ చీమ శ్రీనివాస్ నాయకత్వంలో మహబూబాబాద్‌లో జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చేపడుతున్న ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర సాధనకై పోరాడిన ఉద్యమకారులు పెద్ద ఎత్తున కదిలి వచ్చి ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు. గత ఎలక్షన్లలో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చినటువంటి హామీలను వెంటనే నెరవేర్చాలని ప్రతి ఉద్యమకారున్ని గుర్తించి ప్రస్తుతం ఇస్తున్న ఇందిరమ్మ ఇండ్లలో మరియు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి పథకంలో ఉద్యమకారులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం మండల కోశాధికారి గరుగు రాజు మండల సహాయ కార్యదర్శి ఎండి గఫార్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముదురకోళ్ల నాగరాజు. మండల సంస్కృతిక విభాగం అధ్యక్షురాలు బరిగల విజయ, కత్తుల శ్రీను, నాగరాజు, బొట్ల మధు, వి రమేష్, హర్షం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 32వ నాను మహారాజ్ జాతర ఉత్సవానికి హాజరైన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి






**సారంగాపూర్, జనవరి 16(జనంసాక్షి) :** సారంగాపూర్ మండల కేంద్రంలోని పోట్య గ్రామపంచాయతీ పరిధిలోని బంద్రేవ్ తాండాలో ఐదు రోజులుగా కొనసాగుతున్న 32 వ నాను మహారాజ్ జాతర ఉత్సాహానికి గురువారం నిర్మల్ నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి హాజరై నాను మహారాజ్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కమిటీ నాయకులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జరుపుకునే నానుమహరాజ్ జాతరకు పెద్ద మొత్తంలో గిరిజ నులు హాజరై క్రీడాపోటీలు నిర్వహించడంతో స్నేహభావం పెరుగుతుందన్నారు. ఈ క్రీడల వల్ల శారీరక మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని తెలిపారు. రాబోవు రోజుల్లో ప్రతి గిరిజన మారుమూల గ్రామానికి కనీస సౌకర్యాలు కల్పనకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపట్టిన పథకాలు ప్రతి పేదవాడికి చేరుతు న్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రావుల రామనాథ్, ఎక్స్ సర్పంచ్ దావజీ నాయక్, ఎక్స్ మండల అధ్యక్షులు కరిపి విలాస్, ఎక్స్ సర్పంచ్ దత్తురామ్, ఎక్స్ ఎంపిటిసి రాథోడ్ నారాయణ, ప్రకాష్ నాయక్, సర్పంచ్ కైలాస్, ఎక్స్ సర్పంచ్ ప్ర హ్లాద్,వినోద్, గవాస్కర్, బద్రీ నాయక్, పిటి రామ్ జి, దిలీప్, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# నాను మహారాజ్ జాతర మహెూత్సవానికి హాజరైన డీసీసీ అధ్యక్షులు



**నిర్మల్ బ్యూరో, జనవరి16,(జనంసాక్షి) :**సారంగాపూర్ మండలం బంద్రేవ్ తాండ గ్రామంలో నిర్వహిస్తున్న నాను మహారాజ్ జాతరకు డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు జాతరలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు..ఈ సందర్భంగా ఆలయ కమిటీ శ్రీహరి రావుకి బాజా భజంత్రీలతో ఘనస్వాగతం పలికారు.అనంతరం జాతరలో యువకులకు కబడ్డీ పోటీలు నిర్వహించారు.కబడ్డీ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన జట్టుకు 12000 రూపాయలు బహుమతిగా అందించారు.ఈ కారక్రమం లో సారంగాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హాదీ,నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ సోమ భీంరెడ్డి ,మాజీ జెడ్ పిటిసి పతిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి ,మండల పార్టీ అధ్యక్షులు బొల్లోజి నర్సయ్య ,బార్ అసోసియేషన్ అధ్యక్షులు అల్లూరి మల్లారెడ్డి ,పోతరెడ్డి , మాజీ జెడ్పిటిసి రొడ్డమారుతి,దశరథ్ రాజేశ్వర్ ,నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఈటల శ్రీనివాస్ ,అడెల్లి ఆలయ మాజీ చైర్మన్ శ్రీనివాస్ ,సాదా ప్రశాంత్ ,తేజు నాయక్ ,సత్యపాల్ రెడ్డి ,విలాస్ ,ముఖ్త్యార్,మసీర్,ఎర్రోళ్ల బ్రహ్మం,రాజకుమార్,కొండ శ్రీనివాస్ ,ముత్యం రెడ్డి,విలాస్ రావ్ ,రాజు,సుభాష్ ,అరె చిరంజీవి ,కార్వా నవీన్ రెడ్డి ,రెడ్డి,కైలాష్ ,,నగేష్ గజానంద్ దవూజీ నాయక్ ,తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా పథకం లబ్ధిదారుల సర్వే



**మంచిర్యాల, ప్రతినిధి జనవరి 16 (జనంసాక్షి) :**మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని రామారావుపేట, ఇందారం, టేకుమట్ల, ఎల్కంటి గ్రామ పంచాయతీలలో గురువారం నాడు కొత్త రేషన్ కార్డుల జారీ , రైతు భరోసా పథకం లబ్ధిదారుల ఎంపిక కోసం నిర్వహిస్తున్న సర్వేను మండల పంచాయితీ అధికారి శ్రీపతి బాపు రావు పరిశీలించారు. ఈ సందర్భంగా బాపు రావు మాట్లాడుతూ... అర్హులైన వారందరికీ లబ్ధి చేకూరేలా పకడ్బందీగా సర్వే నిర్వహించాలని అన్నారు. రేషన్ కార్డుల కోసం సర్వేను రెండు రోజుల్లో పూర్తిచేసి గ్రామ సభల కొరకు సిద్ధంగా ఉండాలని తెలిపారు.రైతు భరోసా లబ్ధిదారుల ఎంపిక కొరకు వ్యవసాయ శాఖ , రెవెన్యూ శాఖ అధికారుల సహకారంతో సర్వే నిర్వహించాలని పంచాయితి కార్యదర్శులకు సూచించారు .ఇట్టి పర్యటనలో ఎంపీఓ తో పాటుగా ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు శ్రీమతి డి. రజిత, శ్రీ ఏ.సుమన్, శ్రీమతి ఆర్.శ్రావణి, శ్రీ టి .శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులతో కలిసి సర్వేలో పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్



**పర్వతగిరి, జనవరి 16 (జనంసాక్షి) :**పర్వతగిరి మండల కేంద్రంలో అధికారులు పార్టీ నాయకులతో కలిసి ప్రజా ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు గురించి అధికారులు నిర్వహిస్తున్న సర్వేలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్. ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా,కొత్త రేషన్ కార్డుల పథకాలపై అధికారులు సర్వే నిర్వహించి అర్హులను గుర్తించి, వారి వద్దకే ప్రజా సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రజా ప్రభుత్వం అందిస్తుందని శ్రీనివాస్ నాయక్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ అప్పటినుండి ప్రజల సంక్షేమం కోసం మా నాయకుడు శాసనసభ్యులు కేఆర్ నాగరాజు అహర్నిశలుగా కృషి చేస్తున్నారని శ్రీనివాస్ నాయక్ తెలిపారు. బడుగు బలిన వర్గాలకు ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని శ్రీనివాస్ నాయక్ కొనియాడారు. ఇందిరమ్మ భరోసాతో కౌలు రైతులకు సంక్షేమ పథకం అందించే విధంగా అధికారులు సమన్వయంతో.పనిచేస్తున్నారని శ్రీనివాస్ నాయక్ అన్నారు. గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలకు గత ప్రభుత్వం పట్టించుకోలేదని కొంతమంది ప్రతిపక్ష నాయకులు అమలవుతున్న సంక్షేమ పథకాలు చూసి జీర్ణించుకోలేకపోతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం పై బుర ద జల్లుతున్నారని అన్నారు. రైతులు రైతు కూలీలు పేద వర్గాలకు సంక్షేమ ఫలాలు అందించడమే మా లక్ష్యమని శ్రీనివాస్ నాయక్ అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో పనిచేస్తున్న అధికారులు వారితోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు సొసైటీ డైరెక్టర్ గంగాధర్ రావు, కిసాన్ మండల ఉపాధ్యక్షులు జూలపల్లి సురేందర్రావు, బూత్ కన్వీనర్ పోకల శంకర్, జంగ సాంబయ్య,వర్ధిని పాపారావు,చిర్ర కుమార్, తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదాలు జరుగకుండా జాగ్రత్తగా ఉండాలి

◆ జిల్లా రవాణాశాఖ అధికారి మహమ్మద్ సంధాని



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**రోడ్డుప్రమాదాలు జరుగకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని జిల్లా రవాణాశాఖ అధికారి మహమ్మద్ సంధాని కోరారు. గురువారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవంలో భాగంగా సింగరేణి ఓసి-2లో ఉద్యోగులకు రోడ్డు భద్రత అవగాహన సదస్సు కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా రవాణాశాఖ అధికారి సంధాని మాట్లాడుతూ రహదారి ప్రమాదాలకు ముఖ్య కారణాలు మానవ తప్పిదాల వల్లనే జరుగుతున్నాయని, అందులో ముఖ్యంగా రోడ్డు నియమ నిబంధనలు పాటించకపోవడం వల్ల ఎక్కువ మరణాలు సంభవిస్తున్నాయని తెలిపారు. అతి ముఖ్యంగా ఓవర్ స్పీడ్, ఓవర్ టేకింగ్, నెగ్లిజెన్సీ అండ్ రాష్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ఫోన్ లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, హెల్మెట్ ధరించక పోవడం, సీట్ బెల్ట్ ధరించకపోవడం వల్లనే ఎక్కువ ప్రమాదాలు సంభవిస్తున్నాయని స్పష్టం చేశారు. రోడ్డుపై నడిచే ప్రతి వ్యక్తి ఇది ఒక సమిష్టి బాధ్యతగా భావించి నియమ నిబంధనలు తు.చ తప్పకుండా పాటించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఓసి 2 మేనేజర్ కృష్ణ ప్రసాద్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ సుందర్ లాల్, శ్రీనివాస్, ట్రాన్స్పోర్ట్ హెడ్ కానిస్టేబుల్ రఫీ, సింగరేణి ఓసి2 ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఆర్టిఐ క్యాలెండర్లను ఆవిష్కరించిన జిల్లా పరిషత్ సీఈవో రామ్ రెడ్డి



**చెన్నారావుపేట, జనవరి 16 (జనంసాక్షి):** చెన్నారావుపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సమాచార హక్కు రక్షణ చట్టం -2005 ఆర్టీఐ సంస్థ క్యాలెండర్ ను వరంగల్ జిల్లా పరిషత్ సీఈఓ రామ్ రెడ్డి గురువారం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ, ఎంపీడీవో శ్రీవాణి, ఆర్టీఐ సంస్థ క్యాలెండర్లను ఆవిష్కరణ చేపట్టారు. వరంగల్ జిల్లా పరిషత్ సీఈవో రామ్ రెడ్డి మాట్లాడుతూ సమాచార హక్కు రక్షణ చట్టం-2005 సొసైటీ సామాన్య ప్రజలకు సహ చట్టాలపై కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తుందన్నారు. ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో ఆర్టీఐ మీడియా ముందుంటుందని తెలిపారు.చెన్నారావుపేట స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ, ఎంపీడీవో శ్రీవాణిలు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం-2005పై గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించి వారి హక్కులను తెలియజేయాలని అలాగే వారి పరిధిలోని ప్రజా సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లాలని సంస్థ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు రక్షణ చట్టం-2005 వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కళ్లెపు ప్రణీత్, వర్ధన్నపేట డివిజన్ అధ్యక్షులు ఎద్దు రాహుల్, ఆర్టీఐ యాక్టివిస్ట్ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుడిపై దాడికి ఎమ్మెల్యేకు సంబంధం లేదు

◆ బిజెపి మంచిర్యాల అధ్యక్షుడి మతిభ్రమించిన ఆరోపణ ◆ మంచిర్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి



**మంచిర్యాల, ప్రతినిధి జనవరి 16 (జనంసాక్షి) :**మంచిర్యాల పట్టణంలో ఎక్కడ గొడవ జరిగిన స్థానిక ఎమ్మెల్యే ప్రేంసాగర్రావు పై రుద్దడం మంచిర్యాలలోని విపక్షాలకు రివాజుగా మారిందని మంచిర్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి పేర్కొన్నారు.గురువారం నాడు కాంగ్రెస్ పార్టీ నాయకులు మంచిర్యాల డీసీపీ కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ ,కౌన్సిలర్ ముఖేష్ గౌడ్ ,మిట్టపల్లి లక్ష్మిపై డీసీపీ కి ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.బీజేపీ నాయకుడు మిట్టపల్లి జయరామ రావుపై దాడి ఘటనను ఎమ్మెల్యేపై రుద్దేందుకు బీజేపీ నాయకులు ప్రయత్నం చేస్తున్నారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి ఆరోపించారు. వ్యక్తిగత గొడవలు, భూతగాదాలను ఎమ్మెల్యే కనుసన్నల్లో జరుగుతున్నాయని ఆరోపణలు చేయడం శోచనీయమని అన్నారు. జయరామ్పై దాడికి ఎమ్మెల్యేకు ఎలాంటి సంబంధం లేదని అన్నారు. జయరామ్ రావుపై ఉదయం దాడి జరిగితే రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేయడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యేను ప్రజల్లో బద్నామ్ చేయడానికి బీజేపీ, బీఆరెస్ రెండు విపక్షాలు సంయుక్తంగా కుట్ర చేస్తున్నాయని ధ్వజమెత్తారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయాలని ఉబలాట పడిన రఘునాథ్ రావుకు టికెట్ రాకపోవడంతో మతిభ్రమించి ఎమ్మెల్యే పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడని అన్నారు. ఎమ్మెల్యే కాంగ్రెస్ శ్రేణులను క్రమ శిక్షణలో ఉంచుతున్నారని శ్రేణులు గీత దాటే విధంగా ప్రేరేపితం చేయవద్దని కోరారు. చట్టం తన పని చేసుకుపోతుందని తప్పు చేసే వారికి శిక్ష పడుతుందని అన్నారు.

## రూ.20 వేల ఆర్థిక సహాయం అందించిన బిఆర్ఎస్ నాయకులు



**చెన్నారావుపేట, జనవరి 16(జనంసాక్షి):** మండలంలోని ఖాదర్ పేట గ్రామ బిఆర్ ఎస్ నాయకులు, అమీనాబాద్ మోడల్ స్కూల్ ఎస్ఎంసి కమిటీ వైస్ చైర్మన్ కలకొండ లక్షమణమూర్తి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు.అతని కుటుంబ సభ్యులకు నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశానుసారం రూ. 20 వేల ఆర్థికసహాయంను స్థానిక బి ఆర్ ఎస్ నాయకులు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనుముల కుమారస్వామి, ఖాదర్ పేట బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు చింతం మహేందర్, మాజీ వార్డ్ సభ్యులు ఎరుకల రాజ్ కుమార్, తోట రమేష్, అమీనాబాద్ సొసైటీ వైస్ చైర్మన్ పెండ్లి మల్లయ్య, యూత్ అధ్యక్షులు పెండ్లి రాజశేఖర్, గ్రామ నాయకులు పెంతల బుచ్చిరెడ్డి, పెండ్లి కొమురెల్లి, పెంతల రవి, విజేందర్, మల్లయ్య, గణేష్, రాజేష్, రంజిత్, రాజు, శంకర్, పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరం కంటి పరీక్షల కార్యక్రమం నిర్వహణ

◆ తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షులు రవి పటేల్




**భూపాలపల్లి, జనవరి 16 (జనంసాక్షి):** ఈ నెల 17వ తేదీ న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పుట్టిన రోజును పురస్కరించుకుని జయశంకర్ భూపాలపల్లి జిల్లా తీన్మార్ మల్లన్న టీమ్ ప్రెసిడెంట్ కౌటం రవి పటేల్ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీ వారు రక్తదానం శిబిరము, కంటి పరీక్షల కార్యక్రమన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తీన్మార్ మల్లన్న రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు రజిని కుమార్ పాల్గొని మాట్లాడుతూ మల్లన్న చేస్తున్న పోరాటాలకు తన పుట్టినరోజు సందర్భంగా జిల్లా అభిమానులు రక్త దానం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు , పట్టణవాసులు ఉచిత కంటి పరీక్షలు చేయించుకున్నారు మల్లన్న మీద చూపిస్తున్న ఇంతటి ప్రేమను ఏప్పటికి మర్చిపోలేనిది అన్నారు, తీన్మార్ మల్లన్న టీం సభ్యులు అభిమానులు స్థానికులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజేపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి : జనకిరావు



**మంగపేట, జనవరి 16(జనంసాక్షి) :**రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షుడు రావుల జానకి రావు అన్నారు. గురువారం మండలంలోని వివిధ గ్రామాలలోని బిజెపి సీనియర్ నాయకులను, కార్యకర్తలను మర్యాదపూర్వకంగా కలిసి వారి సలహాలు సూచనలు తీసుకోవడం జరిగింది అని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లోపు బిజెపి కుటుంబ సభ్యులమంతా ఐక్యమత్యంతో ముందుకు సాగుతూ మండలంలో భారతీయ జనతా పార్టీని బలోపేతం చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయకేతనం ఎగిరేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పొదెం రవీందర్, రామిడి సురేష్, నిడదవోలు శ్రీనివాస్, సత్యం, వెంకట్ రెడ్డి, నరసింహ చారి, రామటెంకి, సమ్మయ్య, తిరుపతి, సాంబయ్య, రవి, రామకృష్ణ, సునీల్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వేలాదిగా దళితబిడ్డలు తరలిరావాలి : సురేష్ సురేందర్



**మంగపేట, జనవరి 16(జనంసాక్షి) :**తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ ను వెంటనే అమలు చేయాలని ఫిబ్రవరి 7న హైదరాబాద్లో చేపట్టే లక్ష డప్పులు...మాదిగల సంస్కృతి మహాప్రదర్శన సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గుగ్గిల సురేష్, ఎంఎస్పి మండల అధ్యక్షుడు ఈసంపల్లి సురేందర్లు పిలుపునిచ్చారు. గురువారం మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలలలో పర్యటిస్తూ ములుగు జిల్లాలో ఈనెల 18 నుండి ఫిబ్రవరి 01 వరకు జరిగే మాదిగల సన్నాహక సదస్సులను విజయవంతం చేసే విధంగా ప్రతి ఒక్క దళిత బిడ్డ సంకనా డప్పులు వెంట పట్టుకుని తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లంజపెల్లి కిరణ్, ఆదినారాయణ, ఏంపెల్లి మల్లేష్, పుల్లూరి తిరుపతి, పూస ఉపేందర్, నైనారపు కేశవులు, గోనె అప్పారావు, పూస నవీన్లు పాల్గొన్నారు.

## వైభవంగా నాను మహరాజ్ జాతర హాజరైన డీసీసీ అధ్యక్షులు : కూచాడి శ్రీహరి రావు

**సారంగాపూర్, జనవరి 16(జనంసాక్షి) :**సారంగాపూర్ మండలం పొట్యా గ్రామపంచాయతీ పరిధిలోని బంద్రేవ్ తాండలో నిర్వహిస్తున్న నాను మహారాజ్ జాతరకు గురువారం నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు జాతరలో హాజరైనారు. నానూ మహారాజ్‌గ 32వ జయంతి సందర్భంగా జరిగిన మహోత్సవంలో పూజలు చేసి కొబ్బరి కాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ భజంత్రీలతో ఘనస్వాగతం పలికారు. పూజా అనంతరం శ్రీహరి రావుని పూల మాలలతో సన్మానించారు. జాతర లో యువకులకు కబడ్డీ పోటీలు నిర్వహించారు. పోటీలో పాల్గొనున్న ఆటగాళ్లకు శుభాకాంక్షలు తెలిపి ఆటగాళ్లను అందరిని పరిచయం చేసుకుని కొద్దిసేపు కబడ్డీ పోటీని వీక్షించారు. కబడ్డీ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన జట్టుకు 12000 రూపాయలు బహుమతిగా అందించారు. ఈ కారక్రమంలో సారంగాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హాదీ,నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీంరెడ్డి ,మాజీ జెడ్ పిటిసి పతిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి ,మండల పార్టీ అధ్యక్షులు బొల్లోజి నర్సయ్య,బార్ అసోసియేషన్ అధ్యక్షులు అల్లూరి మల్లారెడ్డి, సారంగాపూర్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ బొల్లోజీ నరసయ్య,దశరథ్ రాజేశ్వర్ ,నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఈటల శ్రీనివాస్, ఎక్స అడెల్లి ఆలయ మాజీ చైర్మన్ శ్రీనివాస్,సాదా ప్రశాంత్ ,తేజు నాయక్



,సత్యపాల్ రెడ్డి ,విలాస్ ,ముక్తార్,ఎర్రోళ్ల బ్రహ్మం, రాజకుమార్,కొండ శ్రీనివాస్ ,ముత్యం రెడ్డి, ఉపాధ్యక్షులు విలాస్ రావ్ ,రాజు,సుభాష్ ,అరె చిరంజీవి , అడ్వకేట్ నవీన్ రెడ్డి ,కైలాష్ ,,నగేష్ గజానంద్ దవూజీ నాయక్ తండా నాయకులు క్రీడాకారులు ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సేవలో ఎస్.ఐల పాత్ర కీలకం

◆ పదోన్నతి పొందిన ఎస్‌ఐలకు ఎస్పీ అభినందనలు




**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో,(జనంసాక్షి) :** ప్రజా సేవలో ఎస్‌ఐల పాత్ర కీలకమని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు అన్నారు. గురువారం కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ శ్రీనివాసరావును ఇటీవల ఏ.ఎస్.ఐల నుండి సబ్ ఇన్స్పెక్టర్‌గా పదోన్నతి పొందిన వారు ఎస్పిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీకి వారు పుష్పగుచ్చాలను అందజేశారు. వీరిలో వాంకిడి పోలీస్ స్టేషన్ లో ఏఎస్‌ఐగా విధులు నిర్వహించిన జాడే శ్యామ్ రావు, సిర్పూర్ టి పోలీస్ స్టేషన్లో పనిచేసిన బి యాదగిరి, రెబ్బెన పోలీస్స్టేషన్లోఏ ఎస్సైగా పనిచేసిన జి లక్ష్మణులకు ఎస్పీ శ్రీనివాసరావు పదోన్నతి సర్టిఫికెట్లను అందజేశారు.

## నేడు జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడి రాక



**వరంగల్ ప్రతినిధి,(జనంసాక్షి) :**షెడ్యూల్డ్ కులాల పరిరక్షణకు నియమించబడిన జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ నేడు (శుక్రవారం) వరంగల్ నగరానికి రానున్నారని జిల్లా కలెక్టర్ డా.సత్య శారద నేడోక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భం గా కలెక్టర్ సత్య శారదాదేవి మాట్లాడుతూ ఎస్సీలకు కల్పించిన హక్కులు, రక్షణ అమలు, బాధితుల కుటుంబానికి చెల్లించే బకాయిలపై కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మ. 2 గం.లకు సంబందిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన అనంతరం ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్థారని తదుపరి మీడియా ప్రతినిధులతో నిర్వహించే సమావేశం పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు.

## మీనాక్షి పత్తి మిల్లులో అగ్ని ప్రమాదం

◆ లక్షల్లో ఆస్తి నష్టం




**కాటారం, జనవరి 16 (జనంసాక్షి) :** మండలంలోని మీనాక్షి పత్తి మిల్లులో గురువారం జరిగిన అగ్ని ప్రమాదంలో లక్షల్లో ఆస్తి నష్టం జరిగినట్టు పత్తి మిల్లు నిర్వాహకులు తెలిపారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో పత్తి మిల్లులో కొనుగోలు చేసి నిల్వ ఉంచిన పత్తికి అకాస్మాత్తుగా మంటలు అంటుకోవడంతో మిల్లు యాజమాన్యం అప్రమత్తమై మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. మంటలు అదుపులోకి రాకపోవడంతో జిల్లా కేంద్రంలో ఉన్న అగ్ని మాపక కేంద్రానికి సమాచారం అందించారు. భారీ మొత్తంలో ఆస్తి నష్టం వాటిల్లినట్లు. జిల్లా కేంద్రం నుండి ఫైర్ సిబ్బంది వచ్చి మంటలు అదుపులోకి తెచ్చినట్లు కాటారం ఎస్‌ఐ అభినవ్ తెలిపారు. మిల్లు యాజమాన్యం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ పరీక్ష ఫీజు చెల్లించాలి




**బెల్లంపల్లి, జనవరి 16, (జనంసాక్షి) :**బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధ్యయన కేంద్రంలో డిగ్రీ చదువుతున్న 1,3,5 సెమిస్టర్ల విద్యార్థిని విద్యార్థులు పరీక్ష ఫీజును ఈ నెల 30వ తేదీలోపు చెల్లించాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్. ఏకాంబరం తెలిపారు. ఈ సెమిస్టర్ లకు సంబంధించిన పరీక్షలు మార్చి నెలలో జరగనున్నాయని పేర్కొన్నారు. కావున విద్యార్థులుపై విషయాన్ని గమనించి వెంటనే ఫీజు చెల్లించాలని సూచించారు. ఇతర వివరాలకు బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధ్యయన కేంద్రంలో సంప్రదించాలని కోరారు.

## హస్త కళాకారుడు చిమ్మని బాలరాజు మృతి



**వరంగల్ ఈస్ట్,(జనంసాక్షి) :** వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 42వ డివిజన్ రంగసాయిపేట ప్రాంతానికి చెందిన హస్త కళాకారుడు చిమ్మని బాలరాజు మృతి చెందారు. వారు వివిధ దేవాలయంలో గత 50 సంవత్సరాలుగా తాను చేసిన విగ్రహాలను ప్రతిష్టాపించి ప్రతి ఒక్కరు కూడా ఇప్పటికీ ఆ యొక్క విగ్రహాలను పూజిస్తున్నారు, తన కళారూపాలు వారు లేకున్నా కలకాలం ఉండిపోతాయి. బాలరాజు తయారు చేసినటువంటి కళారూపాలు ఇప్పటికీ ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలలో ఉన్న దేవాలయాలలో ప్రతిష్టాపించి ప్రతిరోజు పూజలు అందుకుంటున్నాయి. బాలరాజు మృతి రంగశాయిపేట గ్రామంతో పాటు హస్త కళ రంగానికి తీరనిలోటు. ఈ సందర్భంగా పలువురు బాలరాజు మృతికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

## కాంగ్రెస్ పార్టీ అనుబంధ సేవాదళ్ జిల్లా అధ్యక్షునిగా ఏకు రవీందర్



**చిట్యాల, జనవరి 16 (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ అనుబంధ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడిగా ఏకు రవీందర్‌ను నియమించినట్లు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు గురువారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, అయిత ప్రకాష్ రెడ్డి, ఏకు రవీందర్‌కి ఆర్డర్ కాపీని అందజేశారు. ఈ సందర్భంగా ఏకు రవీందర్ మాట్లాడుతూ జిల్లా సేవాదళ్ అధ్యక్షునిగా సహకరించిన రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ పిసిసి కార్యదర్శి దెబ్బేట రమేష్ ,మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి, మూల శంకర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమరయ్య, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు పర్లపెల్లి కుమార్, యూత్ అధ్యక్షులు అల్లకొండ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## జైపాల్ రెడ్డి జయంతి వేడుకలు జరుపుకున్న కాంగ్రెస్ నాయకులు



**సారంగాపూర్ జనవరి 16(జనంసాక్షి) :**నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జైపాల్ రెడ్డి జయంతి సందర్భంగా గురువారం నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరావు హాజరై నాయకులతో కలిసి జైపాల్ రెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంలో మాట్లాడుతూ జైపాల్ రెడ్డి కృషితోనే తెలంగాణ సిద్ధించిందన్నారు. ఆయన రాజకీయ విలువలను పాటించి గొప్ప నేత అని కొనియాడారు. ఉత్తమమైన రాజకీయ నాయకుడిగా కాంగ్రెస్ వాదిగా రాష్ట్రానికి వన్నె తెచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో సారంగాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హాదీ,నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ సోమ భీంరెడ్డి ,మాజీ జెడ్పిటిసి పతిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి ,మండల పార్టీ అధ్యక్షులు బొల్లోజి నర్సయ్య , ఉపాధ్యక్షులు విలాస్ రావు,బార్ అసోసియేషన్ అధ్యక్షులు అల్లూరి మల్లారెడ్డి ,పోతరెడ్డి, మాజీ జెడ్పిటిసి రొడ్డమారుతి,దశరథ్ రాజేశ్వర్ ,నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఈటల శ్రీనివాస్ , అడ్వకేట్ నవీన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మధుకర్ రెడ్డి, ఆలయ మాజీ చైర్మన్ శ్రీనివాస్ ,సాదా ప్రశాంత్ ,తేజు నాయక్ ,సత్యపాల్, ఒలత్రి నారాయణరెడ్డి, బట్టు భోజన్న, ,ముఖ్తార్,మసీర్, రాజకుమార్, కొండ శ్రీనివాస్ ,ముత్యం రెడ్డి,విలాస్ రావ్ ,రాజు,సుభాష్ ,అరె చిరంజీవి , తదితరులు పాల్గొన్నారు

## సర్వేలో పాల్గొన్న ఎంపీడీవో శంకర్ నాయక్




**పర్వతగిరి, జనవరి 16 (జనంసాక్షి) :**వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలో ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత గల పథకాలైన ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, పథకాలపై జరుగుతున్న సర్వేను గురువారం జిల్లా పంచాయతీ ఆఫీసర్ కల్పన పరిశీలించి... పలు సూచనలు చేశారు. సర్వేను పకడిబందీగా నిర్వహించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్ నాయక్ , ఏవో ప్రశాంత్, ఎంపీ ఓ శ్రీనివాస్ , ఆర్‌ఐ కన్నా, సెక్రటరీ రఘు, ఏఈఓలు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



**పెద్దవంగర, (జనంసాక్షి):** కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, అన్నారు. గురువారం మండలంలో అవుతాపురం గ్రామ చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు బెల్లంకొండ ఎల్ల గౌడ్, కుమారుడు బెల్లంకొండ శివకుమార్ ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించగా. అదే గ్రామంలో బొమ్మరబోయిన సోమన్న అనారోగ్యంతో చనిపోయారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి. దయాకర్ రావు,మృతుని ఇంటికి వెల్లి చిత్రపటానికి నివాళులు అర్పించి. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేసి వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఈదురు ఐలయ్య, శ్రీరాం సంజయ్, శ్రీరాం సుధీర్, స్థానిక గ్రామ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పకడ్బందీగా సర్వే నిర్వహిస్తున్న అధికారులు





**వరంగల్ ప్రతినిధి: జనవరి 16 (జనంసాక్షి) :**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందించడానికి క్షేత్రస్థాయిలో గ్రామస్థాయి అధికారులు క్లస్టర్ స్థాయి అధికారులు అర్హులైన పేదలను పారదర్శకంగా ఎంపిక చేయడానికి లబ్ధిదారుల గృహాలను పరిశీలించి సర్వే నిర్వహించారు. గురువారం వరంగల్ జిల్లా దుగ్గొండి మండలంలో ఎంపీడీవో డాక్టర్ లెక్కల అరుంధతి క్షేత్రస్థాయిలో గ్రామాలకు వెళ్లి రైతు భరోసా రేషన్ కార్డులు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నియమ నిబంధనల మేరకు అర్హులైన వారిని ఎంపిక చేయడానికి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రైతు భరోసా రేషన్ కార్డులు జాబితా రూపొందించడానికి మండలంలో ఏడు బృందాలుగా ఏర్పడి సర్వేను ప్రకడ్బందీగా చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసాలో ఇచ్చిన సూచనల మేరకు అర్హుల జాబితాను ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు. అర్హులైన వరికి రేషన్ కార్డు అందించడానికి దరఖాస్తుదారుల సమక్షంలో సర్వే నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో అరుంధతి తెలిపారు. మండలంలోని రేకంపల్లి తిమ్మంపేట నాచినాపల్లి, దుగ్గొండి గ్రామాల్లో సర్వే బృందాలు క్షేత్రస్థాయిలో లబ్ధిదారులను ఎంపిక చేయడానికి సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డాక్టర్ లెక్కల అరుంధతి స్థానిక తహసిల్దార్ రవిచంద్ర రెడ్డి, ఎంపీ ఓ మోడల్ శ్రీధర్ గౌడ్, ఆర్ఐ రాంబాబు, ఈజీఎస్ ఏపీవో శ్రీనివాస్, గ్రామ కార్యదర్శులు అధికారులు పాల్గొన్నారు.

# బిజెపి నూతన మండల కార్యాలయం ప్రారంభం

◆ బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

**చెన్నారావుపేట, జనవరి 16(జనంసాక్షి):** చెన్నారావుపేట మండల కేంద్రంలో నూతన భారతీయ జనతా పార్టీ మండల కార్యాలయాన్ని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ప్రారంభించారు. నూతన భారతీయ జనతా పార్టీ చెన్నారావుపేట మండల కార్యాలయాన్ని మండల సీనియర్ నాయకులు వనపర్తి మలయ్య, సంగెం శంకర్ లతో కలిసి బుధవారం రాత్రి ప్రారంభోత్సవం చేశారు. అనంతరం బిజెపి సీనియర్ నాయకులు, మండల నాయకులు రాణా ప్రతాప్ రెడ్డి ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నర్సంపేట నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలలో నూతన పార్టీ కార్యాలయాలను ప్రారంభించ బోతున్నామని తెలిపారు. అందులో భాగంగా చెన్నారావుపేట మండల కేంద్రంలో నూతన మండల పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించినట్లు తెలిపారు.రానున్న గ్రామ సర్పంచ్ ఎన్నికలలో బిజెపి గెలుపే ధ్యేయంగా పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ దుంకదువ్వ రంజిత్, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్,



ఖానాపురం మండల అధ్యక్షులు రాధారపు అశోక్, బిజేవైఎం జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు, చెన్నారావుపేట మండల బిజేవైఎం అధ్యక్షులు కొనుకటి నవీన్ రెడ్డి, సీనియర్ నాయకులు విజయ్ రెడ్డి, కొండ్లె లక్ష్మీ నరసయ్య, కీసరి సాంబరాజు, కాటి హరీష్, కొంకీస విఘ్నేష్ గౌడ్, ఖలీల్, మామిడాల రమేష్, మేడి సంతోష్, కందాల చంద్రమౌళి, మరాటి ఉప్పలయ్య, కర్రె సాయిబాబా, రాజశేఖర్, మండల పార్టీ నాయకులు, యువ మోర్చ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇరుముడితో శబరిమలై బయలుదేరిన భక్తులు

**నర్సంపేట .జనవరి 17 (జనంసాక్షి) :** నర్సంపేట పట్టణం యందు శ్రీ శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప దేవాలయం నందు ఆలయ గుమస్తా దేశిరాముఇరుముడి స్వీకరించగా అర్చకులు దేవి బృందం చే ఇరుముడి కట్టుకొని శబరిమలై యాత్రకు బయలుదేరడం జరిగింది ఇట్టి



కార్యక్రమంలో పాల్గొన్న వారు ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆలయ అధ్యక్షులు సైఫా సురేష్ ప్రధాన కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా. దోమకుంట్లా సదానందం .బండారుపల్లి చెంచారావు. మడ్డ పెల్లి రామ్ చందర్. ఐడి పాముల వెంకన్న. కన్నయ్య .మరియు బంధుమిత్రులు కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## సర్వేను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్



**స్టేషన్ ఘన్పూర్, జనవరి 16,(జనంసాక్షి):** మండలంలోని రాఘవపూర్, మీదికొండ, విశ్వనాదపూ ర్, అక్కపల్లిగూడెం, పాంనూర్, కొత్తపల్లి గ్రామాలలో గురువారం రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ గృహముల అబ్ధిదారుల ఎంపిక నిమిత్తం అధికారులు సర్వే నిర్వహించారు. మండలంలోని విశ్వనాధపురం లో నిర్వహిస్తున్న సర్వే ను అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్ పరిశీలించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ అర్హులకు న్యాయం జరిగేలా సర్వే చేపట్టాలని, ఎలాంటి లోటు పాట్లకు తావివ్వవద్దని తెలిపారు. ఈకార్యక్రమంలో తహసిల్దార్ వెంకటేశ్వర్లు, ఆర్ ఐ కే శ్రీకాంత్,ఏఈఓ ఈశ్వరి,సంబం ధిత అధికారులు పాల్గొన్నారు.

## కోటగుళ్ళలో భూపాలపల్లి ఎస్ఐ సాంబమూర్తి ప్రత్యేక పూజలు

**గణపురం, జనవరి 16(జనంసాక్షి):** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వ రాలయం కోటగుళ్ళ లో గురువారం భూపాలపల్లి ఎస్ఐ మచ్చ సాంబమూర్తి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ఆయనను సాదరంగా ఆహ్వానించి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కోట గుళుపరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు నాగరాజు ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.



# కాంగ్రెస్ ప్రజా పాలనలో సామాన్యులకే లబ్ధి పొందే అవకాశం

◆ కాంగ్రెస్ ప్రజాపాలనలో ప్రతి ఒక్క సామాన్యులకు న్యాయం

◆ మార్కెట్ కమిటీ చైర్మన్

**జనగామ ప్రతినిధి, జనవరి 16(జనంసాక్షి):** జనగామ మండలం శామీర్ పేట గ్రామంలో ప్రజా పాలనలో భాగంగా ఈనెల 26వ తేదీ నుండి అమలు కానున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ,ఇందిరమ్మ ఇండ్లు, కొత్త ఆహార భద్రత కార్డులు మొదలగు సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధంగా అందరికీ పారదర్శకంగా కేటాయించే విధంగా



చూడాలని అధికారులను జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ కోరారు. శామీర్ పేట గ్రామంలో కొత్త రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల జాబితాలో ఉన్న వారి వివరాలు సేకరిస్తున్న అధికారులతో కలిసి అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో సంపత్ కుమార్, గ్రామ సెక్రెటరీ స్వప్న , మండల రెవెన్యూ అధికారులు మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చాడగొండ కృష్ణారెడ్డి ,కాంగ్రెస్ నాయకులు బాల్నె సుధాకర్, కాంసని భాస్కర్ రెడ్డి సాధన మధుసూదన్, పత్తి నరేందర్ తాండ్ర ప్రవీణ్, తాండ్ర నర్సింగరావు,మెరుగు గణేష్, జిల్లెల కనకరాజు, రాజు,శివ, కారోబర్ పాషా,గ్రామ పంచాయతీ సిబ్బంది శివ తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు దరఖాస్తుల ఆహ్వానం

**నర్సంపేట, జనవరి 17 (జనంసాక్షి) :**వరంగల్ జిల్లాలోని పోడుభూముల హక్కు పత్రాలు కలిగి ఉన్న గిరిజన రైతుల నుండి సోలార్ పవర్ ప్లాంట్లకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించనున్నారు. ప్రధానమంత్రి కిసాన్ ఉర్జా సురక్ష పవం ఉత్సవ్ మహాబియాన్ (పీఎం, కుసుము) పథకం ద్వారా సోలార్ పవర్ ప్లాంట్స్ ఏర్పాటుకు ఉత్సాహవంతులైన గిరిజన రైతుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. వరంగల్ జిల్లా వ్యాప్తంగా గల ప్రతీ సబ్ స్టేషన్ (ఉప -విద్యుత్ కేంద్రం) నుండి 5 కిలో మీటర్ల పరిధిలో గల గిరిజన రైతులకు అవకాశం కల్పిస్తున్నట్లు వరంగల్ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి గురువారం సౌజన్య తెలిపారు. ఆసక్తిగల రైతులు జనవరి 19వ తేదీ వరకు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి వరంగల్, కార్యాలయం యందు తమ దరఖాస్తులను సమర్పించాలని కోరారు. తద్వారా గిరిజన రైతులు తమ భూములను స్వయం సహాయక సంఘముల ద్వారా లీజు కౌలు పొందే అవకాశం కలదని తెలిపారు. ఈ పథకానికి సంబంధించి పూర్తి వివరాలు కోసం 9652369090 నెంబర్ కి సంప్రదించగలరని సూచించారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటిద్దాం

◆ రోడ్డు ప్రమాదాలను నివారిద్దాం◆ ఎస్ఐ తాజుద్దీన్

**ఏటూరునాగారం,జనవరి 16(జనంసాక్షి) :** రోడ్డు ప్రమాదాలను నివారించడంలో ప్రతి ఒక్క వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు తప్పకుండా పాటించాలని ఏటూరునాగారం ఎస్సై తాజుద్దీన్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం బస్టాండ్ ఆవరణలో వాహనదారులకు ప్రయాణికులకు



జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాల కార్యక్రమంలో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై తాజుద్దీన్ మాట్లాడుతూ, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాల భారీ నుండి తమను తాము రక్షించుకోవాలని సూచించారు. ప్రమాదకరమైన డ్రైవింగ్ ఎవరు కూడా చేయకూడదని, వాహనాలను ఓవర్టేక్ చేయకుండా నిదానమే ప్రధానం, నిబంధనలు పాటించాలన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సిఆర్పీఎఫ్ పోలీసులు వాహనదారులు ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ మీసేవ వెబ్సైట్ పట్ల జాగ్రత్త

◆ జిల్లా ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ సమాజి దేవేందర్



**ములుగు బ్యూరో,(జనంసాక్షి):**ప్రభుత్వం కొత్త మీసేవ సెంటర్లను ఏర్పాటు చేయబోతుందని, అందుకు మీసేవ వెబ్ సైట్ లింక్ ద్వారా నమోదు చేసుకోవాలని వస్తున్న అసత్య ప్రచారాన్ని నమ్మి మోసపోవద్దని జిల్లా ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే మీసేవ సెంటర్ నిర్వాహణ కోసం దరఖాస్తు చేసుకోవాల్సిందిగా సందేశం పంపుతూ మోసగాళ్లు నకిలీ మీసేవ పోర్టల్ ను కూడా రూపొందించారని తెలిపారు. ఆ పోర్టల్ లో నమోదు చేసుకోవాల్సిందిగా సందేశం పంపుతున్నారని, ఈ విషయమై కేసు నమోదై దర్యాప్తు జరుగుతోందని, నకిలీ వెబ్ సైట్ ను బ్లాక్ చేయడానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు.ఈ నకిలీ వెబ్ సైట్కి ఎలాంటి వ్యక్తిగత సమాచారమూ ఇవ్వవద్దని,డబ్బులు చెల్లింపు చేసి మోసపో వద్దని ఆయన తెలిపారు.